ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 26.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సురక్షితమైన, సంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం భారత్, ఆస్ట్రేలియాలు కలిసి పనిచేస్తూనే ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
2. భారత-కెనడా ఆర్థిక భాగస్వామ్యం పరస్పర నమ్మకంతో ముందుకు సాగుతుందని, ఇది రెండు దేశాల శ్రేయస్సుకు ఉపకరిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ధీమా వ్యక్తం చేశారు.
3. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాల అమలును మరింత బలోపేతం చేయడానికి సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ నిన్న న్యూఢిల్లీలో **'PM-AJAY'** పోర్టల్, **'AJAY'** మొబైల్ యాప్‌ను ప్రారంభించారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ధర్మశాలలో జరిగిన క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 92 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది.

----------------------------------------

**PM-JAPAN AUSTRALIA FM**

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత పునరుద్ధరణ వంటి రంగాలలో భారత్-ఆస్ట్రేలియా మధ్య అభివృద్ధి చెందుతున్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' గురించి చర్చించినట్లు ప్రధానమంత్రి మోదీ సామాజిక మాద్యమ పోస్టులో తెలిపారు. స్వేచ్ఛా,

బహిరంగ, సురక్షితమైన, సంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం ఇరు దేశాలు కలిసి పనిచేస్తూనే ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

అలాగే, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మొటెగీకి కూడా ప్రధానమంత్రి సమావేశమయ్యారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును పెంపొందించడంలో 'భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని మోదీ పునరుద్ఘాటించారు.

**NSD**

---------------------------

**MORN.GOYAL CANADA**

భారత-కెనడా ఆర్థిక భాగస్వామ్యం పరస్పర నమ్మకంతో ముందుకు సాగుతుందని, ఇది రెండు దేశాల శ్రేయస్సుకు ఉపకరిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ధీమా వ్యక్తం చేశారు. నిన్న రాత్రి కెనడాలోని టొరంటోలో జరిగిన మంత్రుల ప్లీనరీ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన.... రెండు దేశాల మధ్య కొత్త వాణిజ్య, పెట్టుబడి అవకాశాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, ఇరుపక్షాలు 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం' కోసం ముందుకు సాగుతున్నాయని చెప్పారు.

**S/B-PIYUSH GOYAL**

**NSD**

---------------------------

**MORN. JAISHANKAR- AUSTRALIA**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో కలిసి 17వ విదేశాంగ మంత్రుల సదస్సుకు సహ-అధ్యక్షత వహించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం, పశ్చిమ ఆసియా పరిస్థితి, ఇతర ప్రాంతీయ, ప్రపంచ బహుపక్ష అంశాలపై తాము అభిప్రాయాలను పంచుకున్నట్లు డాక్టర్ జైశంకర్ తెలిపారు. రెండు

దేశాల మధ్య ఉన్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థిరమైన పురోగతిని కూడా వారు సమీక్షించారు. అణుశక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన యురేనియం సరఫరాలతో సహా ఇంధన రంగంలో సహకారం విస్తరిస్తోందని డాక్టర్ జైశంకర్ చెప్పారు. అలాగే, ఇరు దేశాలు కీలకమైన ఖనిజాల రంగంలో భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**S/B- JAISHANKAR**

**NSD**

----------------------------

**VIRENDRA-PM AJAY APP**

షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాల అమలును డిజిటలైజ్ చేయడానికి, మరింత బలోపేతం చేయడానికి సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ నిన్న న్యూఢిల్లీలో **'PM-AJAY'** పోర్టల్, **'AJAY'** మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. పూర్తిగా డిజిటల్ వర్క్ ఫ్లో, రియల్-టైమ్ ప్రాసెసింగ్ వైపు మారాలనే లక్ష్యంతో రూపొందించిన 'ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన' PM-AJAY పథకం అమలును ఈ పోర్టల్ వేగవంతం చేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. పథకానికి సంబంధించిన సేవలను మొబైల్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం, గ్రామ స్థాయిలో ప్రణాళిక అమలు, క్షేత్ర-స్థాయి పర్యవేక్షణను మెరుగుపరచడం, రియల్-టైమ్ రిపోర్టింగ్‌ను సులభతరం చేయడం, పారదర్శకత, డిజిటల్ గవర్నెన్స్‌ను బలోపేతం చేయడం ఈ 'PM AJAY' మొబైల్ యాప్ ముఖ్య ఉద్దేశ్యమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఈ సందర్భంగా డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ సంక్షేమ కార్యక్రమాల కోసం పారదర్శకమైన, డిజిటల్, సాధికారతతో కూడిన సేవలను అందించడంలో ఈ పోర్టల్ ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు.

**NSD**

----------------------------

**EVE. AMIT SHAH RAJASTHAN VISIT**

దేశ సరిహద్దు గ్రామాల్లో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సాయుధ బలగాలను ఆధునీకరిస్తూ ఉగ్రవాదంపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. రాజస్థాన్‌లోని బికనీర్ సమీపంలో బిఎస్ఎఫ్ అవుట్‌పోస్ట్‌లో జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి... 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సరిహద్దులను రక్షించడమే కాకుండా సరిహద్దు జిల్లాల ప్రజల్లో స్థైర్యాన్ని నింపినందుకు బిఎస్ఎఫ్ బలగాలను ఆయన కొనియాడారు. దేశ సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేయడానికి బిఎస్ఎఫ్, సైన్యం, స్థానిక యంత్రాంగం, అప్రమత్తమైన పౌరులతో కూడిన నాలుగు అంచెల వ్యూహాత్మక రక్షణ వ్యవస్థ అవసరమని అన్నారు.

**NSD**

---------------------------

**IPL-CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ధర్మశాలలో జరిగిన క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 92 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. 255 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్, మరో మూడు బంతులు మిగిలి ఉండగానే 162 పరుగులకు ఆలౌట్ అయింది. 33 బంతుల్లోనే నాటౌట్‌గా 93 పరుగులు చేసిన రజత్ పటిదార్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

మొహాలీలోని న్యూ చండీగఢ్‌లో ఈరోజు రాత్రి ఏడున్నర గంటలకు జరిగే మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు శుక్రవారం జరిగే క్వాలిఫైయర్-2లో గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది. ఆ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు, ఈ నెల 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్‌లో చోటు దక్కించుకుంటుంది.

**NSD**

----------------------------

**IMD-WEATHER**

ఈరోజు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల పాటు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ ఉత్తరాఖండ్‌లలో కూడా వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్, కొంకణ్, గోవా, ఒడిశా, సౌరాష్ట్ర, కచ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని కూడా ఐఎండీ పేర్కొంది.

మరోవైపు, ఆదివారం వరకు బీహార్, కర్ణాటక, ఈశాన్య రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే మూడు రోజుల్లో కేరళ, మాహె, లక్షద్వీప్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, రాయలసీమ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**EVE. MANDAVIYA-YOGA**

2036 ఒలింపిక్స్ కు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో యోగాభ్యాసాన్ని ఒలింపిక్ క్రీడల్లో చేర్చడానికి కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ కీలక ముందడుగు వేశారు. ఇందులో భాగంగానే వచ్చే నెల 4 నుండి 8 వరకు అహ్మదాబాద్‌లో మొట్టమొదటి "ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్ 2026" నిర్వహించనున్నారు.

**NSD**

----------------------------

**TRIPTI** **MP-I**
**27.05.2026**

**MORN. JAISHANKAR- AUSTRALIA**

External Affairs Minister Dr S Jaishankar co-chaired the 17th Foreign Ministers' Framework Dialogue with his Australian counterpart Penny Wong in New Delhi last evening. Dr Jaishankar said that they exchanged views on the Indo-Pacific, the situation in West Asia, and other regional, global and multilateral issues. They also reviewed the steady progress of the Comprehensive Strategic Partnership between the two nations. Dr Jaishankar added that cooperation is expanding in energy sector including uranium supplies to generate nuclear energy. He added that two countries are also engaged in critical minerals.

**[S/B- JAISHANKAR]**

**CB/ ADITYA/ANUPAM/ 0529**

**TRIPTI** **MP-I**
**27.05.2026**

**MORN.GOYAL CANADA**

Union Minister for Commerce and Industry Piyush Goyal has expressed confidence that the next chapter of the India-Canada economic partnership will be driven by trust, leading to the shared prosperity of the two nations. Addressing the opening Ministerial Plenary Session, 'From Political Reset to Commercial Delivery' in Toronto, Canada last night, Mr Goyal emphasized that trust between the nations is unlocking new trade and investment opportunities as both sides push for Comprehensive Economic Partnership Agreement (CEPA). The Minister spoke about how the CEPA will serve as a key catalyst in expanding trade and investment ties while opening new avenues for collaboration across sectors. He also said that diversity defines relations between India and Canada.

**(S/B-PIYUSH GOYAL)**

Highlighting the dynamism in the Indian Economy, Mr Goyal said that India will continue to remain the world's fastest-growing large economy for the next three decades.

**CB/ SHIVANG/ANUPAM/MAIL/ 0543**

**BS EP-I 26.05.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red alert predicting heatwave to severe heatwave conditions over Madhya Pradesh, Uttar Pradesh and Vidarbha tomorrow. The weather agency has also forecast heatwave conditions over Delhi, Haryana, Chandigarh, Punjab, Rajasthan, Chhattisgarh, Coastal Andhra Pradesh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha, Telangana and Uttarakhand for the next two to three days. The IMD has also predicted hot and humid weather conditions over Gangetic West Bengal, Konkan, Goa, Odisha, Saurashtra, Kutch, Tamil Nadu, Puducherry and Karaikal during the next two to three days.

The Met Department has also predicted heavy rainfall over Bihar, interior Karnataka and the north-eastern region till Sunday. According to the Met Department, thunderstorms accompanied by lightning and gusty winds are likely over Kerala, Mahe, Lakshadweep, Madhya Maharashtra, Marathwada, Rayalaseema, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana and parts of the North East during the next three to four days. Similar weather conditions are expected over the Andaman and Nicobar Islands, Arunachal Pradesh and Coastal Karnataka till tomorrow.

**ISHANI/ 2032 HRS**

**BS EP-1 26/05/2026**

**VIRENDRA-PM AJAY APP**

Social Justice and Empowerment Minister Dr Virendra Kumar today launched the PM-AJAY Portal and AJAY Mobile App to digitize and strengthen the implementation of Scheduled Caste welfare schemes in New

Delhi. Ministry of Social Justice and Empowerment said that the initiative will expedited and ensure the quality of implementation of Pradhan Mantri Anusuchit Jaati Abhyuday Yojna (PM-AJAY) scheme aimed at transition from paper based workflow and processing towards a fully digital workflow and real-time processing. The Ministry said that the PM AJAY Mobile App aims to provide mobile-based access to schematic services, village level last mile planning and implementation, improve field-level monitoring, facilitate real-time reporting, and strengthen transparency and digital governance.

On the occasion, Dr Kumar described this initiative as a major step towards transparent, digital and empowered service delivery for SC welfare initiatives. The Minister also administered the pledge for Senior Citizen Welfare followed by the pledge on Nasha Mukt Bharat.

The PM AJAY Mobile App has been conceptualized and developed as a unified digital platform to transition from paper based workflow such as surveys and village development plans preparation at field level to digital platform. The Mobile App also facilitate Unified login system, grassroot level planning role-based access control, geo-tagging, dashboard reporting, mobile inspections, photo uploads, notifications, and integration with existing portals.

**<><>ADITYA/ANUPAM/1925 HRS**

**BS EP-1 26/05/2026**

**PM-JAPAN AUSTRALIA FM**

Foreign Affairs Minister of Australia Penny Wong today called on Prime Minister Narendra Modi in New Delhi. In a social media post, Mr Modi discussed the growing India-Australia Comprehensive Strategic Partnership in areas such as defence, trade, technology and ensuring supply chain resilience. The Prime Minister said, India and Australia will continue to work for a free, open, secure and prosperous Indo-Pacific.

The Prime Minister also received Minister for Foreign Affairs of Japan Toshimitsu Motegi. He reaffirmed the vital role of the India-Japan Special Strategic and Global Partnership in advancing peace, stability and prosperity across the Indo-Pacific and beyond.

**<><>ANUPAM/1917**

**TRIPTI MP-I I**
**27.05.2026**
**IPL-CRICKET**

In IPL Cricket, Royal Challengers Bengaluru stormed into the final beating Gujarat Titans by 92 runs in the Qualifier one match at Dharamshala last night. Chasing a mammoth target of 255 runs, Gujarat Titans were all out for 162 with three balls to spare. Rahul Tewatia was the top scorer with 68 runs. For Royal Challengers Bengaluru, Jacob Duffy took 3 wickets while Bhuvneshwar Kumar, Rasikh Salam Dar and Krunal Pandya took two wickets each.

Earlier, put into bat first, Royal Challengers Bengaluru posted a massive 254 runs losing five wickets in the stipulated 20 overs. Rajat Patidar played a captain's knock scoring unbeaten 93 runs off just 33 balls. Virat Kohli and Krunal Pandya added 43 runs each. For Gujarat Titans, Kagiso Rabada and Jason Holder took two wickets each. Rajat Patidar was named the Player of the Match.

The eliminator will be played today between Sunrisers Hyderabad and Rajasthan Royals in New Chandigarh, Mohali at 7:30 PM. The winner will take on Gujarat Titans in Qualifier 2 on Friday for a place in the final, which will be played on 31 of this month at Narendra Modi Stadium in Ahmedabad.

**<<>> MAYUR/CB/NET/0555**